
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
గురువారం 31
అక్టోబర్ 2024



## ప్రజలందరికీ దీపావళి శు భాకాంక్షలు...ఎంఎల్ఏ మట్టా.



**సత్తుపల్లి అక్టోబర్30 ప్రజా జ్యోతి.**

దీపావళి పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, కచ్చితంగా కాటన్ వస్త్రాలు ధరించి,షూ వేసుకొని టపాకాయలు కాల్చాలని సూచించారు.నిర్లక్ష్యాన్ని పూర్తిగా వదిలి, భక్తిశ్రద్ధలతో దీపావళి పండగ జరుపుకోవాలని, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ఎంత తక్కువ టపాకాయలు కాలిస్తే అంత మంచిదని అన్నారు. పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, ప్రజలందరూ గుమ్మాలలో వెలుగులు నింపి,చెడుని పారద్రోలి,అంతా శుభాలు జరిగి అభివృద్ధి చెందాలని నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు.

## అయ్యప్ప వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ మట్టా

### అయ్యప్ప స్వామి దేవాలయంలో లక్ష్మీ గణపతి హెూమం.

**సత్తుపల్లి అక్టోబర్30 ప్రజా జ్యోతి.**

పట్టణ శివారులో గల శ్రీహరి హరాత్మక అయ్యప్ప స్వామి 9 వ వార్షికోత్సవం సందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వార్షికోత్సవ వేడుకల్లో బుధవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వేశ్వరుడికి అభిషేకం, అయ్యప్ప స్వామి విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, కల్లూరు ఏసీపి అనిశెట్టి - మిగతా9లో



# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే సిబ్బంది పట్ల కఠినంగా వ్యవహరించాలి
- ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావాలి
- ప్రతి ఆసుపత్రి వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి
- వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమావేశం నిర్వహించారు. సివిల్ ఇన్ ఫ్రా, వైద్య శాఖ సిబ్బంది హాజరు నమోదు, వైద్య కళాశాలలో ఔట్ సోర్సింగ్ నియామకాల ప్రక్రియ, డ్రగ్స్ (మందుల) నిల్వల సద్వినియోగం, ఆసుపత్రుల నిధుల వినియోగం మొదలగు వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన, స్పందించే విధానం చాలా దారుణంగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే స్పృహ లేకపోతే పని చేయవద్దని అన్నారు. పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని, ఇది లేకుండా ఎంత మౌళిక వసతులు కల్పించినా ప్రజలలో విశ్వాసం కల్పించలేమని అన్నారు.

జిల్లాలోని పి.హెచ్.సి, సబ్ సెంటర్, జనరల్ ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, ఎం.సి.హెచ్ లలో పని చేసే వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు - మిగతా9లో

# వరి ధాన్యం కేటాయింపుకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**రైస్ మిల్లులో తాళ్ పేరుతో ధాన్యంలో కోతలు పెట్టవద్దు**

**రైస్ మిల్లర్ల ధాన్యం కేటాయింపుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : జిల్లాలోని రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చూపించడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారంటీపై మిల్లర్లతో, బ్యాంక్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు చేయడం జరుగుతుందని ప్రభుత్వం పాలసీ నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ/ 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, గతంలో బకాయిలు ఉండి సకాలంలో పెనాల్టీతో సహా చెల్లించిన మిల్లర్లు 20 శాతం బ్యాంకు గ్యారంటీ/25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, వంద శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీతో డిఫాల్ట్ ఉన్న మిల్లర్లు 25 శాతం బ్యాంకు గ్యారంటీ/ 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చూపెట్టాల్సి ఉంటుందని అన్నారు.రైస్ మిల్లులకు ధాన్యం మొత్తం కేటాయింపుల ప్రకారం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుభ్రం చేయకుండా కొనుగోలు చేయవద్దని ఆదేశాలు జారీ చేశామని, మిల్లుల వద్ద తాళ్ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు.రైస్ మిల్లుల వద్ద హామాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో అధికంగా ధాన్యం కొనుగోలు కూడా లేదని, మనపై అధికంగా ఒత్తిడి లేకపోయినా ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని అన్నారు.ఖమ్మం, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి గోడౌన్ స్పేస్ ఉన్నందున, ముందుగా ఖమ్మం జిల్లా స్పేస్, ఎఫ్.సి.ఐ. అలాట్మెంట్ జరిగేలా చూడాలని అన్నారు. మిల్లుల వద్ద ఉన్న గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాలకు త్వరగా అందజేయాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు దగ్గర్లోని రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ చేయాలని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎప్పుడు, ఎంత వస్తుందో ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరు కు వినతి పత్రం అందచేసిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం మరియు సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :గత కేసిఆర్ ప్రభుత్వంలో సొంత ఇంటి స్థలములో గల నిరుపేద కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మూడు లక్షల రూపాయలకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను ఆనాటి ప్రభుత్వము అందించడం జరిగినది.ప్రస్తుతము నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వము వాటికి సంబంధించిన జీవోను రద్దు చేయడం జరిగింది.సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు కొన్ని గృహాలు నిర్మాణదశలో ఉన్నాయని,ఈ నిర్మాణ దశలో ఉన్న గృహాల నిరుపేద లబ్ధిదారులకు రాబోయే ఇందిరమ్మ గృహాలలో వీరికి కూడ అవకాశం కల్పించి ని ఆదుకోవాలని.రఘునాథపాలెం గ్రామం నందు ఇంతక మునుపే గృహ నిర్మాణాల నిమిత్తం మంజూరు చేయబడిన పట్టాల లబ్ధిదారుల భూముల నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు చేయబడినందున, ప్రత్యామ్నాయ భూమి చూయించి నిర్వాసితులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ నీ కోరుతూ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మరియు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం , సత్తుపల్లి బిఆర్ఎస్ శ్రేణులు వినతి పత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, రెడ్డెం వీర మోహన్ రెడ్డి,పాలెపు రామారావు, కనగాల వెంకట్రావు,వేంసూర్ మండలం మాజీ ఎంపీపీ పోగుట్ల వెంకటేశ్వరరావు, పెనుబల్లి మాజీ ఎంపీపీ అలేఖ్య, తల్లాడ మండల మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యులు కూసంపూడి రామారావు, కట్ట అజయ్ కుమార్ , నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, దుగ్గిరాల వెంకట్ లాల్ ,శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, బద్దం కోటిరెడ్డి, వజ్రాల రామిరెడ్డి, శీలంశెట్టి వీరభద్రం, లబ్ధిదారులు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు దీపావళి వేడుకలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుమారుడు,మనుమరాలుతో కలిసి దీపావళి వేడుకలలో పాల్గొన్నారు.దీపావళి పర్వదినం సందర్భంగా ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో బుధవారం సాయంత్రం వేడుకలు ప్రారంభించారు.ఎంపీ వద్దిరాజు తన కుమారుడు నిఖిల్ చంద్ర, మనుమరాలుతో కలిసి సరదాగా చిచ్చుబుడ్లు కాల్చారు, మనుమరాలు సహశ్రికను ఉత్సాహపర్చారు.

## క్రీడలు మానసిక శారీరక ఆనందాన్ని ఆరోగ్యాన్ని కలిగిస్తాయి..బండి రమేష్




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం టూ స్థాయిలో దీపావళి సందర్భంగా నిర్వహించిన ఇన్విటేషన్ మెగా షటిల్ టోర్నమెంట్లో బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బండి రమేష్, ప్రముఖ న్యాయవాది మక్కెన రాము మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. మక్కెన రాము స్పాన్సర్ చేసిన బహుమతులను అందించారు. అనంతరం సీనియర్ క్రీడాకారుడు ఉసేన్ ను సన్మానించారు.ఈ టోర్నమెంట్లో ప్రథమ బహుమతి లక్ష్మణ్, షాజీ, ద్వితీయ బహుమతి రమేష్ ఆసిఫ్, తృతీయ బహుమతి రామారావు సురేష్ పొందారు.ఈ కార్యక్రమంలో లినిర్వాహకులు 52 డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, మాజీ కౌన్సిలర్ రమేష్, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, బి. రాజేందర్, పి. ముత్తయ్య, బి. భాస్కర్, ఎస్కే వహీద్, కిన్నెర లక్ష్మణ్, ఉప్పల రమేష్, చిన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్ ఎస్పీ కాలువలోకి దూసుకెళ్లిన లారీ...



పెనుబల్లి, అక్టోబర్ 30, ప్రజాజ్యోతి : పెనుబల్లి మండలం విఎం బంజర గ్రామ శివారులోని ఎస్పీ కాలువలో కి ఐరన్ లోడుతో వెళుతున్న లారీ దూసుకెళ్లింది. గుజరాత్ వెళుతున్న లారీ విఎం బంజర్ సమీపంలోని సాగర్ కాలవలో బుధవారం అదుపుతప్పి పడిపోయింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. ఐరన్ లోడుతో వెళుతున్న ఈ టెన్ టైర్ లారీ అదుపుతప్పి సాగర్ కాలవ లో పడే సమయంలో వంతెనకు రక్షణగా ఏర్పాటు చేసిన గోడ ను లారీఢీ కొట్టి కాలవలోకి చొచ్చుకపోయింది.

# ఎంబిబిఎస్ లో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం, ఆర్థిక సాయం



### ముఖ్య అతిథులుగా పసుమర్తి, లక్కినేని

### విద్యార్థులకు చెతస్కోపులు బహుకరించిన నవీన్

కల్లూరు అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): ఇటీవల ప్రకటించిన నీట్ లో ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబిబిఎస్ లో సీట్లు సాధించిన శాంతినగర్ కు చెందిన విద్యార్థులను,డీఎస్సీలో ఎస్ జి టి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటి,శాంతినగర్ పెద్దలు,కమ్యూనిటీ హాల్ పరిరక్షణ సమితి కమిటీ సభ్యులు,శాంతినగర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్ నందు ఘనంగా సత్కరించడం జరిగింది.ఎంబిబిఎస్ లో సీట్లు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అదేవిధంగా ప్రముఖ నవీన్ మెడికల్ షాప్ యజమాని నవీన్ కుమార్ చెతస్కోపులు బహుకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు పాల్గొని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు ముందు శాంతినగర్ నిర్వహించే అన్ని మంచి కార్యక్రమాలకు మావంతు సహకారం ఉంటుందని, విద్యార్థులు చక్కగా చదివి,గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోని మాజీ ఎంపీటీసీ సభ్యులు ఖమ్మంపాటి పుల్లారావు,కొండూరు కిరణ్ కుమార్,శాంతినగర్ పెద్దలు ఖమ్మంపాటి బాబురావు, ఖమ్మంపాటి అప్పలస్వామి, యంగల వెంకటేశ్వర్లు,మాజీ వార్డు సభ్యులు వెంగళ పెంటయ్య,మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,మోదుగు రమేష్, బొల్లెపోగు జాన్సన్,రావూరి యోహాను,నడ్డి వెంకటేశ్వర్లు, చెరుకుమల్లి శేఖర్,వేల్పుల వరదయ్య కమ్మపాటి బాలస్వామి, కొరకప్పు ప్రసాద్,మల్లాది ప్రసాద్, ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటీఅధ్యక్షులు ఆదూరి కిరణ్, జిల్లా తిరుమలరావు,కొత్తపల్లి వీరేంద్ర,మల్లాది బసవయ్య,కిన్నెర మల్లయ్య,సంగేపు యాకోబు ఖమ్మంపాటీ స్వామిదాస్, మాతిపోగు రమేష్, తేల్లపుట్ట రాంబాబు,ఖమ్మంపాటి ప్రకాష్ కిన్నర యాకోబు కమ్యూనిటీ హాల్ పరిరక్షణసమితి అధ్యక్షులు ఖమ్మంపాటి అప్పారావు,కొత్తపల్లి ఏసు,కంచెపోగు,ఉపేంద్ర ఖమ్మంపాటి రమేష్,రావూరి సీతారాములు,శాంతినగర్ మహిళలు తరితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు దీపావళి శుభాకాంక్షలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : దీపావళి పర్వదినం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, దేశవిదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.ఈ పండుగ సందర్భంగా పూజలు,నోములు భక్తిప్రపత్తులతో జరుపుకుంటారని,మిఠాయిలు, బహుమతులు పంచుకుంటారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.టపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు ప్రజలను కోరారు.ప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని, శుభాలు జరుగాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు

# పదవి విరమణ ఉద్యోగులను సన్మానించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, జిల్లాలో వివిధ శాఖలలో పనిచేసి, పదవీ విరమణ పొందుతున్న సిబ్బందిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించారు. బోనకల్ మండలం కలకోట జెడ్పిఎస్ఎస్ లో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న డి. వెంకటేశ్వర్లు, ఫైర్ స్టేషన్ మధిర లో లీడింగ్ ఫైర్ మెన్ గా పనిచేస్తున్న బి. రాంబాబు, జీజేసి(గర్ల్స్), ఖమ్మం లో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేయుచున్న జి. వెంకట్ రెడ్డి, పిహెచ్సి తిరుమలాయపాలెం లో ఫార్మాసిస్ట్ గా పనిచేయుచున్న డి. హీరలాల్ లు ఈనెల పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి కలెక్టర్, జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవి విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి కుటుంబంతో జీవనం సాగించాలని అభిలాషించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రయోజనాలన్ని త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగ నిర్వహణలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వి. సుబ్బారావు, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# యస్.బి.ఐ.టి. లో ఘనంగా డిప్లొమా ఫ్రెషర్స్ డే





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్థానిక యస్.బి.ఐ.టి. డిప్లొమా కళాశాలలో ఈ రోజు ఫ్రెషర్స్ డే ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ పేదరికము, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ విద్యకు ఆటంకం కలుగకుండా కష్టపడి చదవాలని సూచించారు. ఇంటర్ నుండి కాకుండా డిప్లోమ నుండి ఇంజనీరింగ్ కు వస్తే అధిక నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చని చెప్పారు. ప్రణాళిక బద్దమైన మరియు నైపుణ్యాభివృద్ధి గల విద్యతోనే సరియైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు తగ్గట్టు తమ కళాశాలలో బోధనా పద్ధతులు, శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాలను వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా కృష్ణ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? యస్. శ్రీనివాసరావు, డా? జె. రవీంద్రబాబు, డిప్లోమా ఇన్ ఛార్జి యమ్.డి. జహీరుద్దీన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నవంబర్ నుండి నిత్యం అన్నదాన కార్యక్రమాలు..





### గొల్లగూడెం దుప్పట్లు పంపిణీలో మోదుగు బాలకృష్ణ..

### అభినందించిన కాపా సుధాకర్ వీరారెడ్డి..

తల్లాడ, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్): సమాజంలో సేవా కార్యక్రమాలు చేస్తున్న బాలకృష్ణ రాజకీయాల్లోకి కూడా వస్తే బాగుంటుందని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ అన్నారు. బుధవారం బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాపా సుధాకర్ తో పాటు వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి హాజరై పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కోటీశ్వరులు చాలామంది ఉన్నప్పటికీ సేవ చేసి ద్రాతృత్వం కొందరికి మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. తాను సంపాదించిన దాంట్లో పేదలకు చేయాలనే తలంపు రావటం అభినందనీయమని, ఈ సందర్భంగా బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాలకృష్ణను గ్రామస్తులు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, బోనాసి శ్రీనివాసరావు, మహిళలు పెద్ద ఎత్తున

# మిస్ట్ లో ముగిసిన వర్క్ షాప్.



సత్తుపల్లి అక్టోబర్30 ప్రజా జ్యోతి. : స్థానిక మదర్ తెరిసా అటానిమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న సిఎస్సి విభాగానికి చెందిన విద్యార్థులకు గత3 రోజుల నుండి జరుగుచున్న వర్క్ షాప్ బుధవారం నాటితో ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపినారు.గత 3 రోజులపాటు జరిగిన వర్క్ షాప్ లో మెంటర్ పి.సాయి పవన్ బ్రైనో విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యం లో విద్యార్థులకు డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్,మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నేటి పోటీ ప్రపంచంకు తగ్గట్టుగా, విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన ప్రాజెక్టును చాలా తక్కువ సమయంలో ఎలా రూపొందించాలో విద్యార్థులకు తెలియజేశారు.అదేవిధంగా పైతాన్ ప్రోగ్రాంను సులభతరంగా నేర్చుకొనుటకు పాటించాల్సిన టిప్స్ ను సులువైన పద్ధతిలో తెలిపారు.అదే విధముగా ప్రాజెక్ట్ రూపకల్పనలో, పైతాన్ ప్రోగ్రాం రాయడంలో విద్యార్థులకు ఉన్న సందేహాలను మెంటర్ క్షుణ్ణంగా వివరించారు. ఈ వర్క్ షాప్ ముగింపు రోజున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో నిలబడాలంటే పుస్తక పఠనంతో పాటు, సాంకేతికతను అభివృద్ధి, పరచుకోవడం ద్వారా పోటీ ప్రపంచంలో రాణించగలరని తెలిపినారు.అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేటి సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. నేటి ప్రపంచ దేశాలు వ్యవసాయ, సాంకేతిక ,రక్షణ ,వాణిజ్య, వైద్య రంగాలలో,మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాలలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు,రోబోటిక్స్ కు మానవ రహిత సేవలలో వినియోగిస్తున్నారని అన్నారు. అందువలన వాటికి ప్రోగ్రాం డిజైన్ చేసేది సిఎస్సి విద్యార్థులే అని అన్నారు. అందువలన గ్రామీణ వాతావరణంలో ఉన్న తమ కళాశాలలో, కార్పొరేట్ కళాశాలలకు, ఏమాత్రం తీసిపోకుండా అన్ని విభాగాలలో విద్యార్థులకు వర్క్ షాప్స్ నిర్వహించి,విద్యార్థులకు స్కిల్స్ ను అభివృద్ధికి దోహదపడేలా వారికి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలోఇంజనీరింగ్ డీన్ డాక్టర్ .జాకీర్ హుస్సేన్ , ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్.ఎం.వి రామచంద్ర రావు , సిఎస్సి విభాగం అధిపతి పి.మాధేశ్వర రావు ,వర్క్ షాప్ కోఆర్డినేటర్ సిహెచ్. రాజా జాకోబ్ , వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యానికి 47వేలు అందించిన సింగరేణి జిఎం.



## మానవత్వం చాటుకున్న సింగరేణి కార్మికులు.

సత్తుపల్లి అక్టోబర్30 ప్రజా జ్యోతి.: సింగరేణి గెస్ట్ హౌస్ లో పనిచేస్తున్న నాగరాజు గత 9 సంవత్సరాల నుంచి గాలి బ్లాడర్ లో స్టోన్స్ సమస్యతో బాధపడుతుండగా, వైద్యం చేపించుకునే స్తోమత లేక, సింగరేణి జిఎం శాలెం రాజును ఆశ్రయించగా, సింగరేణి అధికారులు, కార్మికులు మానవత్వంతో అందరూ తలా కొంత నగదును వేసుకొని మొత్తం 47 వేల రూపాయలను ఆయన వైద్య ఖర్చులకు బుధవారం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ నిరుపేద కావటంతో అందరూ సమిష్టిగా కలిసి ఆయన ఆరోగ్యాన్ని కాపాడినాము అని, సమిష్టి కృషితోనే ఏదైనా సాధించవచ్చు అని, నగదు అందించిన అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఓలు ప్రహ్లాద,నరసింహారావు, రామకృష్ణ,శ్రీనివాస్, అధికారులు, ఉద్యోగులు, కార్మికుల పాల్గొన్నారు.

# లాభసాటి ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతుల దృష్టి మరల్చాలి




## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తరించాలి

## ప్రతి క్లస్టర్ పరిధిలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట విస్తరించాలి

## ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : జిల్లాలో లాభసాటి ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతుల దృష్టి మరల్చాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంపై వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రత్యామ్నాయ పంట సాగులను ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో విస్తృతం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలు రైతులకు పూర్తిగా వివరించాలని కలెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఆహార ధాన్యాలలో స్వయం వృద్ధి సాధించేందుకు వ్యవసాయాన్ని ప్రోత్సహించామని, హరిత విప్లవం ద్వారా ఎకరానికి పండే పంట దిగుబడి 3 రెట్లు పెరిగి ఆహార స్వావలంబన సాధించామని అన్నారు. మన దేశ జనాభా లో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడినప్పటికి జిడిపి లో వ్యవసాయ వాటా కేవలం 16 శాతం మాత్రమే ఉందని అన్నారు. వ్యవసాయం ద్వారా అధిక లాభాలు రైతులకు వచ్చేలా చేసేందుకు మన ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయాన్ని లాభ సాటిగా చేయడం ద్వారా సమాజంలో అంతరాలను తగ్గించవచ్చని, గ్రామీణ ప్రాంతాలలో మనం విప్లవం సాధించేందుకు మన దగ్గర ఉన్న జ్ఞానాన్ని క్షేత్ర స్థాయికి తీసుకొని వెళ్ళాలని అన్నారు. వరి పంట సాగు విస్తీర్ణం తగ్గించాలని, దీనికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పామాయిల్ పంటకు కూలీల అవసరం లేదని, పురుగుల మందు బాధ ఉండదని, కోతుల, జంతువుల బెడద ఉండదని, అధిక లాభాలు ఉంటాయని అన్నారు. రాబోయే నెల రోజులలో జిల్లాలోని ప్రతి క్లస్టర్ పరిధిలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఇద్దరు రైతులచే కొత్తగా ఆయిల్ పామ్ పంట వేసేలా వ్యవసాయ విస్తరణ అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం పెద్ద రైతులను, నీటి సరఫరా అందుబాటులో ఉన్న పొలాలను గుర్తించాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో నెల రోజులలో 10 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కల ప్లాంటేషన్ పూర్తి కావాలని, గుర్తించిన రైతుల నుంచి మొక్కలకు డ్రిప్ ఇరిగేషన్ డీడీలు సేకరించి పొలాల్లో డ్రిప్ సౌకర్యం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ పంట సాగు చేస్తూ లాభాలు పొందిన రైతులను గుర్తించి వారి సక్సెస్ స్టోరీలను రైతులకు వివరించాలని, క్షేత్రస్థాయిలో రైతులను పర్యటనకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంట ద్వారా రైతులకు ఆదాయం వస్తుందని, ప్రభుత్వం సబ్సిడీ సైతం అందిస్తుందని అన్నారు.రైతులకు వరి పంట ద్వారా ఎంత ఆదాయం లభిస్తుంది, ఆయిల్ పంప్ సాగు చేస్తే మూడు సంవత్సరాల తర్వాత నెలకు ఎంత లాభం వస్తుందో స్పష్టంగా తెలియజేస్తూ అవగాహన కల్పించాలని, వరి పంట సాగు చేయడంలో ఉన్న కూలీల ఇబ్బంది, కోతులు, వరదల వల్ల వచ్చే నష్టాలు ఆయిల్ పామ్ పంట సాగులో ఉండవని రైతులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## నవంబర్ 5న ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన, అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయపార్టీలు, సంఘాల, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బిసి కమీషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 5న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం కానున్నదని, అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు హాజరై తమ అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా నేరుగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో నవంబర్ 5న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమీషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బిసి వెల్ఫేర్ శాఖ కమీషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని, ఉమ్మడి ఖమ్మం (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలకు సంబంధించి అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమీషన్ కు నివేదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బిఆర్ఎస్ ఒత్తిడితోనే విద్యుత్ చార్జీల పెంపు వాయిదా.



కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.

కారేపల్లి, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి: బిఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒత్తిడి మేరకే రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు చార్జీలను పెంచకుండా నిర్ణయం తీసుకున్నాయని దీంతో సామాన్యులకు ఇది ప్రజలు పెరగకుండా ఊరట కలిగిందని వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ ఉన్నారు. బుధవారం సింగరేణి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముత్యాల, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు విద్యుత్ వినియోగదారుల బిల్లులను పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి చేయడంతోనే ప్రభుత్వం వెనకడుగు వేసిందన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చటం లో పూర్తిగా విఫలమైందన్నారు. రైతు రుణమాఫీ చేయకపోగా రైతుబంధును నిలిపివేసిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందన్నారు. తొలుత టపాసులు కాలుస్తూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు ధారావత్ మంగీలాల్,బానోతు రాందాస్, జూపెల్లి రాము,సిద్ధంశెట్టి చిన్న నాగయ్య,భర్మావత్ రాందాస్, తమ్మినేని ముత్తయ్య,సురభి సాగర్,గందరబోయిన సత్యనారాయణ,రెడ్డేబోయిన వెంకటేశ్వర్లు,నవీన్,పొగాకు సాయి,అజ్మీర సూక్యా పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేద్రం ప్రారంభం.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి. మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు.



కారేపల్లి, అక్టోబర్ 30,ప్రజా జ్యోతి: సిం గరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని ఐకెపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సింగరేణి స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు మద్దతు ధర లభించడంతోపాటు, రైతులకు సంబంధించిన నగదు రైతుల బ్యాంకు అకౌంట్లో నమోదు అవుతాయని అన్నారు. ప్రస్తుతం మండల పరిధిలో ఐదు దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, వాటిని వినియోగించుకుని లబ్ధి పొందాలని రైతులకు సూచించారు. ధాన్యం మద్దతు ధర సన్నాలకు రూ 2320 తో పాటు రైతులు వరి ధాన్యాన్ని కల్లాలలో ఆరపెట్టుకొని 17 శాతం లోపు తేమ లేకుండా చూసుకోవాలన్నారు. బోనసుగా రూ 500లు చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్. సంపత్ కుమార్, ఎంపీడీవో జి. సురేందర్, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, సిపిఎం నాయకులు కొండెబోయిన నాగేశ్వరావు,తలారి దేవప్రకాస్, వజ్జా రామారావు,సమైక్య అధ్యక్ష కార్యదర్శులు సుజాత, నాయిని నాగమణి, సీసీలు చైతన్య ,తుమ్మలపల్లి అనిల్ , పగడాల పుష్ప, గౌసియా బేగం, విజయలక్ష్మి ఐకెపి సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బిజెపి 30 లక్షలు సభ్యత్వాన్ని కలిగి ఉంది

ప్రపంచంలో చైనా తర్వాత అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్నది బిజెపి పార్టీనే

బిజెపి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గోలి మధుసూదన్ రెడ్డి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ 30 లక్షల సభ్యత్వం కలిగి ఉందని ప్రపంచంలో చైనా తర్వాత అతి ఎక్కువ సభ్యత్వం కలిగి ఉన్న పార్టీ బిజెపి అని గోలి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీశ్రీ హోటల్ లో జరిగిన బిజెపి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం సందర్భంగా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, తాండ్ర వినోద్ రావులు మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారినీ జైలుకు పంపిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఇప్పుడు నిద్ర మత్తులో ఉన్నారనీ విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీలు, ఎక్కడ అవినీతి జరిగిందో, అక్రమంగా స్థలాలు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తాహసిల్దారులుగా పనిచేసి అవినీతికి పాల్పడి చట్టాన్ని ఉల్లంఘించినవారిని జైల్ కి పంపిస్తాం అనీ మాట తప్పారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక తాను ముక్కలేనని, భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా కాంగ్రెస్ బి ఆర్ ఎస్, అడ్డుకునే అవకాశం ఉంటుందని ఆరోపించారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. బిజెపి నిభందనలు ప్రకారం 6 ఏళ్ల కు ఒక్కసారి సభ్యత్వం ఇస్తామని, 3 ఏళ్లకు నిర్మాణం లో మార్పులు జరుగుతాయన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పు లు వస్తున్నాయనీ ఎన్నికలకు మందు కాంగ్రెస్ ఇచ్చినా 6గ్యారెంటీ లు పూర్తి స్థాయి అమలకు నోచుకోలేదనీ విమర్శించారు. అరకొర ఋణ మాఫీలు చేసీ... రైతులను మోసం చేసిందనీ, ధాన్యానికి క్వింటాకు 500 ఇస్తాం అన్నారనీ, ఇప్పుడు సన్నం ధాన్యం కు ఇస్తాం అంటున్నారనీ విమర్శించారు. నరేంద్ర మోడీ నాయకత్వం లో రైతులకు ఏ నష్టం రాకుండా చూసుకుంటున్నమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అన్నీ రకాల పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ జిల్లా ఇన్చార్జి ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, దొంగల సత్యనారాయణ, తక్కెళ్ళ పల్లి నరేందర్ లు పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్, నున్నా రవిలు, మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు విజయారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య మరియు జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మట్టా.





## గణపతి పూజలో పాల్గొన్న మట్టా.

సత్తుపల్లి అక్టోబర్30 ప్రజా జ్యోతి.: మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ రైతులకు బోనస్ ఇచ్చిన దాఖలాలు లేవని,సన్న రకానికి 500 రూపాయలు బోనస్ ఇస్తూ, పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయటం కాంగ్రెస్ పేదల పార్టీ అని నిదర్శనం అవుతుంది. నిరుపేదలు లబ్ధి పొందాలంటే అభివృద్ధి చెందాలన్నా,కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు రైతులు కోసం రైతుల అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తున్నారని, రైతులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. అదేవిధంగా మదర్ తెరిసా కళాశాలలో గల వినాయక దేవాలయం 9 వ వార్షికోత్సవ సందర్భంగా ఆయన ఆలయ కమిటీ సభ్యులు ఆయను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు, అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఆయన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సొసైటీ సీఈవో జగన్మోహన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు భీమిరెడ్డి నరసింహారెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మేక సతీష్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి, కనుమతి రెడ్డి కేశవరెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, బొమ్మరెడ్డి కేశవరెడ్డి రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన యం.జె.పి. కూసుమంచి విద్యార్థులు



పాలేరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి : 3 రోజులు పాటు మధిరలోని బోనకల్ జూని యార్ కాలేజిలో, జరిగిన జిల్లాస్థాయి బి.సి. గురుకుల స్పోర్ట్స్ మీట్ అండర్-14 విభాగంలో నాయకన్ గూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులు కూసుమంచి పాఠశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్షిప్ సాధించారు. కబడ్డీ విభారం గేమ్ లో ప్రథమ స్థానం సాధించడం తొ పాటు, అథ్లెటిక్స్ విభాగంలో క్లీన్ స్వీప్ సాధించారు. 100 మీ. పరుగు పందెంలో ప్రథమ స్థానం, 200 మీ. ప్రథమస్థానం, 600 మీ. ప్రథము, తృతీయ స్థానాలు లాంగ్ జంప్ లో ప్రథమ, ద్వితీయస్థానాలు, షాట్ పుట్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి ఉమ్మడి జిల్లాలో ఓవరాల్ చాంపియన్ గా సాధించారు. విద్యార్థులను ఆర్.సి. ఒ బ్యూలా రాణి, డి.సి.ఒ జోతిర్మయి, ప్రిన్సిపాల్ పి. మల్లయ్య, ఎ.టి.పి, డిప్యూటి వార్డెన్, ఉపాధ్యాయులు, మండల ప్రజలు, తల్లి దండ్రులు అభి నందించారు .

# బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల మీద విద్యుత్ చార్జీల భారం మోపేందుకు ప్రయత్నించిందని నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రజల పక్షాన పోరాడి, 18,500 కోట్ల రూపాయల భారం ప్రజల మీద పడకుండా అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా అడ్డుకున్నారని తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే వరకు వెంటాడుతూనే ఉంటామని ఎమ్మెల్సీ , మాజీ ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కామెంట్స్..ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక ప్రజలను పక్కదారి పట్టించడానికి ఒక్కొక్కరు ఒక్కొక్క రోజు ప్రెస్ మీటులు పెట్టి తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్ళబుచ్చుతున్నారు. పేదలకు కెసిఆర్ ఇచ్చిన . 2000 పెన్షన్ 4000 ఇస్తా అన్నారు. తులం బంగారం ఇస్తా అన్నారు. రుణమాఫీ అన్నారు . సగం మందికి కూడా రాలేదు.ప్రజలలో అసంతృప్తి వుంది. ఎంఎల్ఏ లు గ్రామాలలో తిరిగే పరిస్థితి లేదు.ప్రజలు గోసపడుతున్నారు. మాయమాటలు చెప్పి అధికారం సాగించారు.ఖమ్మం జిల్లాలో కూడా ఒకమంత్రి చేయమంటారు. మరి మంత్రి వద్దు అంటారు. మూడో ఆయన నేనే రెండో స్థానం వాళ్ళ పని చేయొద్దు నామాటే వినాలి అంటాడు.ఒకరోజు కాళేశ్వరం ,మరో రోజు ఫోన్ ట్యాపింగ్ ఇపుడు డ్రగ్స్ అని మమ్ములను టార్గెట్ చేస్తున్నారు. దమ్ముంటే అరెస్టు చేయండి .ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవర్చండి .కరెంట్ కష్టాలు మళ్ళీ మొదలు అయ్యాయి.ప్రతీ కుటుంబానికి ఫ్రీ కరెంట్ అన్నారు ఇచ్చింది తక్కువ . కోతలు ఎక్కువ . అనేక కొర్రీలు గతంలో చిన్న పెద్ద పరిశ్రమలకు వేరే వేరే టరీఫ్ వుంది. కానీ కాంగ్రెస్ వీటి రెండిటికీ ఒకే టారీఫ్ చేసింది. దాన్ని బి ఆర్ యస్ పార్టీ వ్యతిరేకించింది. కాంగ్రెస్ ప్రతిపాదించిన 18,500 కోట్ల అదనపు భారంను ఎలక్ట్రిసిటీ బోర్డు తిరస్కరించింది. అది బి ఆర్ ఎస్ సాధించిన విజయం .క ముఖ్యమంత్రి గా ప్రజలకు మేలు చేయాలి కానీ కెసిఆర్ చరిత్ర చేరిపేస్తా,కేటీఆర్ ,హరీష్ రావు అరెస్టు చేస్తా అని. సొల్లు మాటకు మాట్లాడవద్దు.కెసిఆర్ గురించి



ప్రజలకు అంతా తెలుసు. తెలంగాణ చరిత్రలో ఒక స్థిరమైన స్థానం ఆయనది. కెసిఆర్ చరిత్ర చేరిపేస్తే చెరిగేది కాదు .ముఖ్యమంత్రి అంటే ప్రజలందరికీ మీరు ముఖ్యమంత్రి మీ గౌరవాన్ని కాపాడుకోవాలి. అమెరికాలో ఐటీ సమ్మిట్ జరుగుతుంది. మన ఐటీ మినిస్టర్ ఎక్కడ పడుకున్నాడు.అయినా మీకు మొఖం లేదు. మిమ్ములను ప్రజలు , వ్యాపారస్తులు నమ్మే పరిస్థితి లేదు.ఇంట్లో దావత్ చేసుకుంటే రేవ్ పార్టీ అని చిల్లర వేషాలు వేస్తున్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతారు.సండ్రవెంకటవీరయ్య , మాజీ ఎమ్మెల్యే,కామెంట్స్.ధాన్యం కొనుగోలు కేంద్రాలు. పేరుకోసం ప్రారంభిస్తున్నారు.బస్తాలు కానీ ,మిల్లులు కానీ ఇప్పడి వరకు సమన్వయం చేసుకోలేదు.గతంలో ధాన్యం రావడానికి ముందే పక్కా ప్రణాళిక ప్రకారం కెసిఆర్ మిలర్లను, బస్తాలు అందుబాటులోకి తెచ్చారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం కోసం కొనుగోలు కేంద్రం లు ప్రారంభించారు..సన్న బియ్యం కొనుగోలు విషయంలో. అనేక నిభందనలు పెడుతూ రైతులను ఇబ్బంది పెడుతున్నారు.గతంలో కెసిఆర్ ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన ఇల్లు బునాది లెవల్ కు లేచాయి. రాజకీయాలకు అతీతంగా ఆ నిరుపేదలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కోరుతున్న ఆర్డీ ఇంటి పనులు ప్రారంభించిన నిరుపేదలను ఇబ్బందికి గురి చేయకుండా వారికి ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలి అన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి: కూసుమంచి మండలంలో 28 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్. శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు కొరివి వెంకటరత్నం, మండల బీసీ సెల్ అధ్యక్షులు మునిగంటి రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, సీనియర్ మండల నాయకులు ఎడవెల్లి రాంరెడ్డి ,కేశవరెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, పెండ్ర అంజయ్య, శేఖర్ రెడ్డి, పల్లెబోయిన శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి

పాలేరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండలంలో జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. బుధవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా జీళ్ళచెరువు గ్రామానికి చెందిన మల్లం వీరభద్రంకు రూ.14వేలు, కత్తి వీరభద్రం కు రూ.35వేలు చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫార్సు మేరకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. జరిగింది.ఆ చెక్కులను కూసుమంచిలోని మంత్రి క్యాంఫ్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొంత ఆసరాగా ఉంటుందన్నారు. పార్టీలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ పండ్ నుంచి రుణాలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, టీపీసీసి సభ్యులు కొరివి. వెంకటరత్నం, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు. మునిగంటి. రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు. శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఎడవెల్లి రాంరెడ్డి, పెండ్ర అంజయ్య, కేశవరెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పల్లెబోయిన శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతను చాటే ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధనను విజయవంతం చేయాల్సిందిగా జేఏసీ మహిళా విభాగం నేతలు పిలుపు




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : బుధవారం టి ఎన్ జి ఓ ఎస్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశం లినిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కుల వన భోజనాలకు విరుద్ధంగా జరుగుతున్నా సకల ఉద్యోగుల సమ్మేళనం, వన సమారాధన కార్యక్రమం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. నిరంతరం వత్తిడికి లోనియ్యే మహిళలకు వనశమారాధన వంటి కార్యక్రమాలు అటవిడుపుగా ఉంటాయని మహిళా సంఘాల నేతలు అన్నారు. ముఖ్యంగా ఇప్పటి వరకు ఎన్నడూ జరగని రీతిగా ఖమ్మం లో జరుగుతున్న వనసమారాధన కార్యక్రమం పట్ల మహిళలు ఎంతో సంతోషమన్నారు. మహిళలకోసం రూపొందించిన క్రీడా పోటీల్లో మహిళలు అన్ని విభాగాల్లో పోటీచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు ఆయా కార్యావర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ మహిళా ఉద్యోగి విధిగా పాల్గొని ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమం విధిగా పాల్గొనాలని కోరారు. విలేఖరుల లిసమావేశంలో జి ఉష శ్రీ, పి సుధారాణి, ఎస్ లలిత కుమారి, జి లలితమ్మ, కె పద్మజ, సి హెచ్ రోజా, స్వరూప, నాగమణి, షమ్మీ, శ్వేత, జి రమ, కె సుధా, ఎస్ విజయ, ఎస్ భవాని, పద్మ, పి చంద్రకళ, జి లావణ్య, టి భవాని, కేశవ లక్ష్మి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## బాల మంచ్ సేవలు అభినందనీయం.... డాక్టర్ మట్టా.




సత్తుపల్లి అక్టోబర్30 ప్రజా జ్యోతి. : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు బాల మంచ్ సంస్థ వారి ద్వారా నోట్ పుస్తకాలు అందజేయటం అభినందనీయమని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. బుధవారం కాలేజీలో ఆ సంస్థ ద్వారా సుమారు మూడు వేల నోటు పుస్తకాలను వారికి అందించటం అభినందనీయమని ఆయన కొనియాడారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ఈ కార్యక్రమాలు చేయుట వలన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భాగ్యలక్ష్మి, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సంధ్యారాణి,అజయ్, సౌజన్య లతోపాటు సంస్థ బాధ్యులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి..

### కాంగ్రెస్ జిల్లాయువజన నాయకులు అడపా అనిల్..



తల్లాడ, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను వెలుగులతో జరుపుకుంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ దీపావళి పండగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. చీకటిపై వెలుగు, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటామని గుర్తు చేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా కోటి ఆనందాల దీపాలు వెలగాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా ప్రజలందరికీ ఆయన పేరుపేరునా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# సకల ఉద్యోగుల వన సమారాధనను విజయవంతం చేయండి.



కారేపల్లి , అక్టోబర్30,ప్రజా జ్యోతి:సకల ఉద్యోగుల వన సమారాధనను విజయవంతం చేయాలని సింగరేణి మండల ఎంపీఓ, ఖమ్మం జిల్లా మండల పంచాయతీ అధికారుల సంఘం అధ్యక్షులు, సింగరేణి ఏం పీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం కారేపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగుల వనసమారాధన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నవంబర్ మూడో తేదీన ఖమ్మంలోని చెరుకూరి మామిడి తోటలో ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో వనమహోత్సవం జరుగుతుందన్నారు. ఈ వన మహోత్సవానికి ఉద్యోగులందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఉద్యోగులందరి ఐక్యతను చాటే విధంగా అందరూ కలిసి సమన్వయంతో ఉంటే మెరుగైన సమాజం ఏర్పాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎస్. సంపత్ కుమార్, ఎంపీడీవో జి. సురేందర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన మండల మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్



పాలేరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలంలోని అధికారులకు ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రాని మీడియా సోదరులకు కూసుమంచి మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలుతెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ దీపావళి పండగ అందరి జీవితాల్లోనూ సుఖసంతోషాలు నింపాలని, ఆనందాలు వెల్లువెత్తాలని, కష్టాల చీకట్లు తొలిగి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.అందరూ పర్యావరణ అనుకూల దీపావళి చేసుకోవాలని సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనం చాటే విధంగా పండుగ జరుపుకోవాలని అన్నారు.

# సకల ఉద్యోగుల, సమ్మేళనం, సమారాధనను విజయవంతం చేయండి

### అతిధులకు అసౌకర్యం కలిగించొద్దు.

### కార్యక్రమం అసాంతం అప్రమత్తతతో ఉండాలి

### జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి

నవంబర్ నెల 3వ తేదీన జరిగే ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమం నిర్వహించే చెరుకూరి వారి తోటను జేఏసీ సెక్రటేరీ జనరల్ ఏలూరి సందర్శించారు. బుధవారం హైదరాబాద్ నుండి వచ్చిన అయన 3వ తేదీ జరిగే కార్యక్రమ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రధాన వేదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు వేరే మరొక వేదిక ను ఈరోటుచేశామన్నారు. అలాగే ముఖ్య అతిధులు, విశిష్ట అతిధిలు, జిల్లా అధికారులు, ఇతర ఉన్నంతధికారులు, మంత్రులు, ఎం ఎల్ ఏ లు వంటి వారిని ఆహ్వాణించడం ముగిసిందన్నారు. ఆ రోజు జరిగే కార్యక్రమానికి వచ్చిన వారిని సాధారంగా ఆహ్వానించేందుకు ప్రత్యేక బృందలను కేటాయినిన్నట్టు చెప్పారు. ముఖ్యగా భోజనాలు, పార్కింగు, బస వంటి



కార్యక్రమాలకు సైతం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన్నట్టు వివరించారు. అత్యంత ఘనంగా జరిగే కార్యక్రమం ఐనందున ఎక్కడ లోటు లేకుండా చూసుకోవాల్సిన భాద్యత నిర్వాహక్కులపై ఉందని ప్రతీ ఒక్కరూ భాద్యతగా వ్యవహారించాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాపితంగా ఉన్న అన్ని కేడర్ల ఉద్యిగులు కుటుంబాలతో పాటు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి.

### కమ్మ కోమటి నాగేశ్వరరావు ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకుడు.

తిరుమలాయపాలెం, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న ఇంతవరకు రైతులకు ఇచ్చిన హామీలు అమలు కావట్లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద అనుబంధ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు కి రైతుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ తాసిల్దారు నరసింహారావు హామీ ఇచ్చారు. కమ్మ కోమటి నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షలు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని. ఖరీఫ్ -రబ్బి సీజన్లను కలిపి 15000 రూపాయలు రైతులకు ఖాతాలు వేయాలని. 58 సంవత్సరాలు దాటిన రైతులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. ఎన్నికల




ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు బానోత్ శంకర్, మండల కార్యదర్శి పులుగుజు వెంకటస్వామి, వడ్లపూడి వెంకయ్య, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి రాయిండ్ల చిరంజీవి, రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య



పాలేరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి : దీపావళి పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజ లకు , అధికారులకు ప్రజాప్రతినిధులకు నాయకులకు కార్యకర్తలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు. బొందయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని, శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, పాడిపంటలు ఖమ్మం జిల్లా ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ప్రజలందరికీ విజయాలు కలగాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య ఆకాంక్షించారు.టపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా కుటుంబ సభ్యులు అవసరమైన జాగ్రత్తలు పాటించాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు.

# ఘనంగా బెల్లం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



తిరుమలయపాలెం, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య బెల్లం శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. తదననంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంచిపెట్టి సేవా భావాన్ని చాటి చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్. తోట మల్ల వెంకటేశ్వర్లు, దోమల రమేష్, వార నాగరాజు, నల్లబెల్లి లింగయ్య. షేక్ కరీం. గద్దల రామయ్య. చింతల రాము. లింగయ్య. పోట్ల కిరణ్. చిమ్ల సుదర్శన్. షేక్ నజీర్. సైదా. మదర్. నాగరాజు. సుధాకర్ ఖాదర్. గుంతేటి వెంకటేశ్వర్లు. గుంతేటి అనిల్. కొట్టే వీరబాబు. తదితరులుపాల్గొన్నారు.

# రోడ్లు భవనాల శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మట్టా.

## రోడ్ల అభివృద్ధికి 54 కోట్లు మంజూరు చేసిన మంత్రి.

సత్తుపల్లి అక్టోబర్30 ప్రజా జ్యోతి. : నియోజకవర్గంలోని రోడ్ ల పరిస్థితి అధ్వానంగా ఉండటం తో, గమనించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా, ప్రపోజల్ పెట్టమని చెప్పడంతో ఆమె ప్రపోజల్ ఏర్పాటు చేసి ఆయన దృష్టికి తీసుకెళ్లగా, విషయాన్ని గమనించిన మంత్రి వెంటనే రోడ్ల అభివృద్ధికి 54 కోట్లను మంజూరు కి అనుమతించారు. ఆమె వెంట భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు.



# గృహలక్ష్మి పథకంలో సన్సైడ్ లెవల్ వరకు నిర్మించుకున్న గృహాలకు అవకాశం కల్పించాలని కలెక్టర్ కి వినతి

## – జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ తాత మధు,మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) : మండలంలోని పలు సమస్యలతో పాటు గృహలక్ష్మి పథకంలో అర్హులైన వారు గతంలో ఇంటి నిర్మాణంలో బేస్ మెంట్ సన్సైడ్ లెవల్ వరకు నిర్మించుకొని నిర్మాణం ఆగిపోయిన అర్హులైన లబ్ధదారులను ఈ దఫా లో అవకాశం కల్పించాలని ఎమ్మెల్సీ తాతా మధు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని వారి కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తప్పకుండా ఆగి ఉన్న గృహ నిర్మాణాలకు ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో అవకాశం కల్పిస్తానని






ఎమ్మెల్సీ తాత మధు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కు జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి



పాలేరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండగ సందర్భంగా కూస ుమంచి మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణలో పదేండ్ల చీకటిని పారద్రోలి ప్రజలు వెలుగుల రేఖలను సృష్టించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు ప్రజాపాలన పై విషం చిమ్ముతున్న అజ్ఞానులకు జ్ఞానదీపం వెలగేలా లక్ష్మీదేవి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ దీపావళి పండగ ప్రజల జీవితాల్లో వెలుగురేఖలను ఇనుమడింపచేయాలని ఆయన తెలిపారు. టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వెలుగుల పండగను సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి

## మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి. దయాకర్ రెడ్డి



పాలేరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి: వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు.దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరజిల్లాలని ఆకాంక్షించారు.

# అందరికీ దీపావళి శుభాకాంక్షలు.. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి.



సత్తుపల్లి అక్టోబర్30 ప్రజా జ్యోతి. : అజ్ఞాన చీకట్లను పారద్రోలి మన జీవితంలో వెలుగులు నింపే,ఈ దీపావళి అందరికీ శుభం చేకూర్చాలని కోరుకుంటూ. మనసులో చెడుని తొలగించి, మంచిని అభివృద్ధి చేసేందుకు వెలిగించే దీపాలతో,అందరూ సంతోషకరంగా జరుపుకునే ఈ పండుగ సందర్భంగా,ప్రతి ఒక్కరికీ దీపావళీ శు భాకాంక్షలు.

# దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

## కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్



పాలేరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి : చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని కూసుమంచి గ్రామం మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్ అన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా కూసుమంచి మండల ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా కోటి ఆనందాల దీపాలు వెలగాలి ఆయన ఆకాంక్షించారు. ప్రతీ ఇంటి లోగిలి కార్తీక దీపకాంతులతో, అన్నదాత కళ్లల్లో ఆనందపు కాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. అజ్ఞానాంధకారాలు తొలగించి విజ్ఞానపు వెలుగును దీపావళి ప్రసాదించాలి అని దైవిక కాంతి మన అందరికీ శాంతి, శ్రేయస్సు, ఆనందాన్ని అందిస్తుందని అన్నారు. దీపావళి చెడుపై మంచి సాధించే విజయాన్ని సూచిలస్తుందని ఆయన తెలిపారు. దీపావళి సందర్భంగా ఆనంద ఉత్సవాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కూసుమంచి ప్రజలకు, ఉద్యోగులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.

## మండల వ్యవసాయ శాఖ అధికారి రామదుగు వాణి



పాలేరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి: ఈ దీపా వళి పండుగ చీకట్లను తొలగించి మీ జీవిత ంలో కొత్త ఆశలు నింపి, మీకు అత్యంత సంతోషాలు శ్రేయ స్సును అందించాలని కోరుతూ హృద యపూర్వకంగా శు భాకాంక్షలు అని మండల వ్యవసాయ శాఖ అధికారి రామదుగు .వాణి ఆకాంక్షించారు.అలాగే దీపావళి పండుగ రోజున పిల్లలను జాగ్రత్తగా గమనించాలని ఎక్కువ శబ్దాలు వెలుపరిచే టపాసులను కాల్చవద్దని అందరూ పండుగను జాగ్రత్తగా జరుపుకోవాలని ఆమె కోరారు.

# రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు...మువ్వా.



సత్తుపల్లి అక్టోబర్30 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు దీపావళి నరక చతుర్దశి,తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలలో చీకట్లను పారద్రోలి,వెలుగులు నింపాలి అని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల నాయకత్వంలో పేద,బడుగు వర్గాల అభివృద్ధి కొరకు అనేక పధకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు. ఈ పది నెలల కాల వ్యవధి లో ప్రజల కష్టసుఖాలలో భాగ స్వాములము అవుతూ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నాము.ఎలాంటి ప్రమాదాలకు తావులేని విధంగా దీపావళిని అనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతున్నాను. జాగ్రత్తలు పాటించుతూ జీవితాల్లో వెలుగులు నింపే విధంగా దీపాలను వెలిగిస్తూ,సుఖ సంతోషాలతో ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందం వెల్లువిరిసెల జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు.

## కె.పి.ఆర్ స్కూల్లో దీపావళి వేడుకలు.



సత్తుపల్లి అక్టోబర్30 ప్రజా జ్యోతి.: దీపావళి పర్వదిన సందర్భంగా పట్టణంలోని కె.పి.ఆర్ స్కూల్లో ముందస్తుగా దీపావళి వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. పాఠశాలను మొత్తం అలంకరణ చేసి,టపాసులు కాల్చి పండగ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి ప్రత్యేకతను చాటి చెప్పారు. భారతదేశ సంస్కృత సాంప్రదాయాలకు దీపావళి, అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ప్రత్యేకతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండల గ్రామాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి.

నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల. సుధీర్ రెడ్డి

పాలేరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి : వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల. సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా కూసుమంచి మండల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు.దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల .సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఉద్యోగ విరమణ పొందిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ను సన్మానించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ కమిషనర్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ( ఏవో )%వాన్% .అక్తరునీసాబేగం ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమా లలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ హొదాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలు అందించి పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే కాని వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై కు సన్మానం... ఉద్యోగ విరమణ పొందిన ఖమ్మం వన్ టౌన్ ఏఎస్సై పి.సీతయ్య ను పోలీస్ కమిషనర్ కార్యాలయం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించారు. సేవలను కొనియాడారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు వేంకటేశ్, సాంబరాజు, మల్లయ్య, ఆర్ ఐ కామరాజు , సురేష్, శ్రీశైలం, మినిస్ట్రీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

-మొదటిపేజీ తరువాయి

కావాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, అనుమతి లేకుండా తీసుకున్న సెలవులకు జీతం కట్ చేయాలని అయినప్పటికీ పద్ధతి మార్చుకోకపోతే మెడికల్ కౌన్సిల్ కు రాయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, ఆప్తామాలజిస్ట్, డెంటిస్ట్, పిడియాట్రీషియన్, ఈ.ఎన్.టి, గైనిక్, దర్మటాలజీ విభాగాలలో వైద్యుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తూ ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు.

ప్రతిరోజు ఆసుపత్రికి వైద్యులు ఎప్పుడు వస్తున్నారు, డ్యూటీ వదిలి ఎప్పుడు వెళ్తున్నారు, వంటి వివరాలు బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే వారం రోజులలో ప్రతి ఆసుపత్రిలోని ఫార్మసి వద్ద అందుబాటులో ఉన్న మందుల వివరాలు ప్రదర్శించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు.

ఆసుపత్రులలో వైద్యుల రూమ్ వద్ద ఆ డాక్టర్ రౌండ్ లకు ఎప్పుడు వెళ్తారో టైమింగ్ రాసి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆసుపత్రి దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, దీనికి ఆరోగ్య మిత్ర సేవలు వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మంలో నియోజకవర్గాల వారీగా ఆసుపత్రిలో మౌళిక వసతుల కల్పన క్రింద మొత్తం 23 పనులు మంజూరు కాగా 2 పూర్తి చేశామని, 15 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో 4 ఎస్.టి.పి. ల నిర్మాణం పనులు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత షెడ్యూల్ లోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం జిల్లాలోని జనరల్ ఆసుపత్రి, ఎం.సి.హెచ్. డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని, ఆసుపత్రిలో ఎన్ని టాయిలెట్స్ ఉన్నాయి, వాటి ఔట్ లెట్ ఎంత మొదలగు వివరాలు పరిశీలిస్తూ ఎఫ్.ఎస్.టి.పి. నిర్మాణం జరగాలని అన్నారు.

ఎం.సి.హెచ్. టాయిలెట్ల రెనోవేషన్ పనులు పురోగతి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. సబ్ సబ్ సెంటర్ ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిధులను డిఎంఎఫ్టీ నుంచి మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 7 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు వెంటనే రెండు లక్షల చొప్పున నిధులు కేటాయించడం జరుగుతుందని, అత్యవసరమైన పనులకు, అవసరమైన సామాగ్రి కొనుగోలుకు వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో ఖమ్మం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. రాజేశ్వర్ రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. సుబ్బారావు, డిసిహెచ్ఎస్ సూపరింటెండెంట్ డా. కె. రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ మట్టా.

-మొదటిపేజీ తరువాయి

రఘు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించి 9సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలలో భాగంగా తెల్లవారుజామున నుండి లక్ష్మీ గణపతి హొమం,విశ్వేశ్వరునికి అభిషేకం,అయ్యప్ప స్వామి వారి విశేష పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అన్న ప్రసాద్ కార్యక్రమంలో సుమారు 4వేల మంది భక్తులు పాల్గొన్నారు.అన్న ప్రసాదం కార్యక్రమంలో చింతలపాటి సత్యనారాయణ, కూసంపూడి మధుసూదన్ రావు,నాగళ్ళ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా విశేషమైన ఏర్పాట్లు కావించి స్వామి వారి అన్న ప్రసాదం భక్తులందరూ ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను ఎంఎల్ఏ, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు,కోశాధికారి గుండు ఉమామహేశ్వర రావు, గౌరవాధ్యక్షులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, మాజీ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, రావి నాగేశ్వరరావు, పోలిశెట్టి శ్రీ శివకుమార్, భీమిశెట్టి శ్రీనివాసరావు, గుడిమెట్ల సోమేశ్వరరావు, దురిసేటి శ్రీనివాసరావు, మరియు భక్తులు పాల్గొన్నారు. అన్నప్రసాద కార్యక్రమంలో సేవలందించిన భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.